మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి

మొక్కలు నాటుతున్న గోళ్ల భూపతిరావు

భద్రాచలం, డిసెంబర్ 23: భద్రాచలం పట్టణంలోని అభయాంజనేయస్వామి పార్కు ఆవరణలో అత్యధిక పోషక విలువలు కలిగిన పీకేఎం మునగ రకాలను ప్రముఖ పర్యావరణ ప్రేమికుడు, ప్రభుత్వ అవార్డు గ్రహీత డాక్టర్ గోళ్ల భూపతిరావు, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఎల్.వెంకటేశ్వర్లు, గ్రీన్ భద్రాద్రి మాజీ అధ్యక్షుడు రామిశెట్టి కృష్ణార్జునరావు, సంఘ సేవకుడు కడాలి నాగరాజు సోమవారం నాటారు. ఈ సందర్భంగా గోళ్ల భూపతిరావు మాట్లాడుతూ.. మునగ ఆకులో ఎన్నో అనారోగ్యాలను నిరోధించగల పోషకాలు పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. అమెరికా, కెనడాల్లో కూడా మునగ ఆకును పొడిచేసి కారం కలిపి ఆహారంలో ఒక భాగంగా వాడుతున్నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మణుగూరు టౌన్, డిసెంబర్ 23: మణుగూరులో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రారంభించారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో రూ.30 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును, ఆర్‌వోఆర్ వాటర్ ప్లాంట్‌ను, ప్రహరీ నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

పినపాక, డిసెంబర్ 23: ప్రభుత్వ పాఠశాలలో, హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఐలాపురం ఆశ్రమ పాఠశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో మెనూ పరిశీలించారు. మెనూలో తేడా వస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఘనంగా భవానీల ఇరుముడులు

పర్ణశాల, డిసెంబర్ 23: మండల పరిధిలోని సున్నంబట్టి గ్రామంలో సోమవారం గురు భవానీ అర్జున్ ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో భవానీ మాలధారుల ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. సున్నంబట్టి గ్రామంలో 9 మంది భవానీ దీక్షాపరులు దీక్ష చేపట్టి విజయవాడలోని కనకదుర్గ ఆలయంలో జరుగుతున్న ఛండీ యాగానికి వెళ్లి అమ్మవారిని దర్శించుకోనున్నారు.

కష్టజీవులు.. అన్నదాతలు

బూర్గంపహాడ్, డిసెంబర్ 23: మండల పరిధిలోని అంజనాపురంలో రైతు దినోత్సవం సందర్భంగా జీకేఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీ కార్యాలయంలో ఆదర్శ రైతులు సుబ్బిరామిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, సక్రం లక్ష్మి, రజియాను సంస్థ ప్రతినిధులు రజియా, లలిత ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతు గాదె నర్సిరెడ్డి మాట్లాడుతూ.. జై జవాన్.. జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుందని రైతు గొప్పతనం గురించి వివరించారు.

దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు కష్టజీవులని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల పరిధిలోని మోరంపల్లిబంజర్ గ్రామంలో మండుల కంపెనీల ఫీల్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు. పలువురు రైతులను తలకు కండువాలు చుట్టి ఘనంగా సత్కరించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **సత్తుపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యానమ్మదికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించకొని **శ్రీమతి లింగిశెట్టి జగదీశ్వరి**, భర్త: **వెంకటరామారావు**, వృత్తి : **గృహిణి**, వయస్సు : **44** సం॥లు, **నివాసం :** ఇ.నెం. **5-59**, మంగళబజార్, అశ్వారావుపేట, అశ్వారావుపేట మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారికి ఋణం ఇమ్మటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్షయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : జిల్లా రిజిస్ట్రారు ఖమ్మం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా కొత్తగూడెం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిషత్, అశ్వారావుపేట గ్రామ రెవిన్యూ రికార్డు దాఖలా మంగళబజార్ యందు నేను నీకు దఖలు పర్చిన ఇ.నెం. 5-142 దాఖలా M Tiled Roofed ఇల్లు అందుకు అనుభందమైన ఖాళీ స్థలంతో సహ గల దాని మొత్తం విశాల్యం. 180.00 చ॥గ॥లు / 150.48 చ॥మీటర్లు, M Tiled Roofed Plinth Area 150.00 Sq.Fts. **డాక్యుమెంట్ నెం : 4330/2023** గల ఆస్తికి హద్దులు : **తూర్పు :** (కొలత 36'0'') కొలిపాక అరుణ్ గోపి గారి ఇల్లు, **పడమర** : (కొలత 36'.0'') లింగిశెట్టి విజయలక్ష్మి గారి ఇల్లు, **ఉత్తరం:** (కొలత 46'.0'') కొలిపాక అరుణ్ గోపి గారి స్థలం, **దక్షిణం :** (కొలత 44'.0'') గ్రామ పంచాయితి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కేజీబీవీ విద్యార్థులకు విద్యనందించాలి

గుండాల, డిసెంబర్ 23: మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇల్లెందు డివిజన్ కార్యదర్శి బానోత్ నరేందర్ మాట్లాడుతూ.. పది రోజుల నుంచి తమ సమస్యలు పరిష్కరించాలని సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మెలో ఉండడంతో విద్యార్థులు నష్టపోతున్నారని, తక్షణమే ప్రభుత్వం స్పందించి సమగ్రశిక్ష, కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **PUTTA NAGESWAR RAO** (OLD NAME) R/O. H.NO. 8-1-234, GATTAIGUDEM, KSP ROAD, PALVANCHA, BHADRADRI KOTHAGUDEM DIST, TELANGANA - 507115 Changed my name as **PUTTA NAGESWARA RAO** (NEW NAME) S/O, PUTTA SRIRAMULU KMM-

CHANGE OF NAME

I, **NALAMALATI PRASAD** (OLD NAME) S/o. **NALAMATI RAMA RAO** (OLD NAME), R/O. H.No.4-1-78, Dr. Narasimha Veedhi, Bhadrachalam (V) & (Mdl),Bhadradri Kothagudem District, Telangana, Hereby changed my name & My Father's as **NALAMATI PRASAD** (NEW NAME)S/O. **NALAMATI RAMA RAO** (NEW NAME) for all purposes.

CHANGE OF NAME

I, **NALAMATI SACHAVATHI** (OLD NAME) W/o. **NALAMATI PRASAD** R/O. H.No.4-1-78, Dr. Narasimha Veedhi, Bhadrachalam (V) & (Mdl),Bhadradri Kothagudem District, Telangana, Hereby changed my name as **NALAMATI SATYAVATHI** (NEW NAME) W/O. **NALAMATI PRASAD** for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 23 (నమస్తే తెలంగాణ): జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తూ టీఎస్ ఐపాస్, టీ ప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏమాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశించారు. టీఎస్ ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని ఆయన సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందన్నారు. పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని అన్నారు. వారికి అన్ని రకాల అర్హత లుంటే త్వరగా అనుమతులు ఇవ్వాలన్నారు. టీ ప్రైడ్ పథకం కింద 35 శాతం, 45 శాతం సబ్సిడీ పొందవచ్చని చెప్పారు. టీఎస్ ఐపాస్ కింద పరిశ్రమలకు అనుమతుల మంజూరును, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిశ్రమల శాఖ అధికారి తిరుపతయ్య, ఐపీవో పృథ్వి, జిల్లా ఫైర్ ఆఫీసర్ క్రాంతికుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్‌డీఎం రాంరెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్‌మెంట్ అధికారి రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ విపాటిల్

ప్రభుత్వాసుపత్రి నిర్మాణానికి స్థలం పరిశీలన

ఇల్లెందు, డిసెంబర్ 23: ఇల్లెందు పట్టణంలో ప్రభుత్వాసుపత్రి నూతన భవన నిర్మాణానికి సింగరేణి స్థలాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పరిశీలించారు. సింగరేణి ఏరియా జీఎం ఈసం కృష్ణయ్యతో కలెక్టర్ మాట్లాడారు. స్థలాన్ని త్వరగా అందించాలన్నారు. అనంతరం, ఇల్లెందు ప్రభుత్వాసుపత్రిని కలెక్టర్ తనిఖీ చేశారు. డీఎస్పీ చంద్రభాను, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, వైద్యులు హర్షవర్ధన్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల కేటాయింపులో నిరుపేదలకు ప్రాధాన్యం

టేకులపల్లి, డిసెంబర్ 23: ఇందిరమ్మ ఇంటి పథకం కింద గూడు లేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎమ్మెల్యే కోరం కనకయ్య చెప్పారు. ఇందిరమ్మ ఇంటి పథకం నమూనా ఇంటికి తహసీల్ కార్యాలయ ఆవరణలో సోమవారం శంకుస్థాపన చేశారు. వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా సాగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలతోపాటు రేకులు/పెంకుటిల్లు ఉన్న వాళ్లకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. తహసీల్దార్ నాగభవాని, ఎంపీడీవో రవీంద్రరావు, డీఈ వెంకటేశ్వర్లు, ఏఈ డేవిడ్, ఎంపీవో గణేష్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవం

ఇల్లెందు రూరల్: విలియం కింగ్‌కు నివాళి అర్పిస్తున్న ఏరియా జీఎం వీసం కృష్ణయ్య

రామవరం: స్టాల్స్‌ను ప్రారంభిస్తున్న ఏరియా జీఎం

మణుగూరు టౌన్ : సింగరేణి డే వేడుకల్లో అధికారులు, కార్మికులు

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 23: సింగరేణి దినోత్సవం ఇల్లెందు ఏరియాలో సోమవారం ఘనంగా జరిగింది. సింగరేణి వ్యవస్థాపకుడు డాక్టర్ విలియం కింగ్ విగ్రహానికి జీఎం కార్యాలయంలో జీఎం వీసం కృష్ణయ్య పూలమాల వేసి నివాళి అర్పించారు. ఇల్లెందులోని మొట్టమొదటి గని కొత్త పూసపల్లిలో జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. సింగరేణికి పుట్టినిల్లయిన బొగ్గుట్టకు ఎంతో చరిత్ర ఉందన్నారు. ఎంతోమంది సింగరేణీయులను ఉన్నత స్థితికి ఎదగడానికి అవకాశమిచ్చిన ఏరియాగా ఇల్లెందు కీర్తి గడించిందన్నారు. కోల్‌బెల్ట్ ఏరియాలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ ఇల్లెందు ఏరియా ముందుకు వెళ్తున్నదని అన్నారు. ఉద్యోగులు, సూపర్‌వైజర్లు, అధికారుల సమష్టి శ్రమకు గుర్తింపుగా ఫైవ్ స్టార్ రేటింగ్ గనిగా ఇల్లెందు జేకే 5 ఓసీ.. దేశంలోనే రికార్డు సృష్టించి అవార్డును సొంతం చేసుకోవడం గర్వకారణమని అన్నారు. సాయంత్రం జేకేకాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో సింగరేణి దినోత్సవాన్ని జ్యోతి ప్రజ్వలనతో జీఎం కృష్ణయ్య ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, రుచుల స్టాల్స్, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఉత్తమ కార్మికులను, అధికారులను జీఎం సన్మానించారు. ఉత్తమ గృహాలంకరణ, వెల్ బేబీ షో తదితర పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

రామవరం, డిసెంబర్ 23: సింగరేణి కొత్తగూడెం ఏరియాలో ఆవిర్భావ వేడుకలను జీఎం శాలెంరాజు పతాకావిష్కరణతో ప్రారంభించారు. రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అమరవీరుల స్థూపం నుంచి ప్రగతి వనం వరకు సింగరేణి రన్ సాగింది. ప్రగతి వనంలో సింగరేణి జెండాను ఆవిష్కరించి, స్టాల్స్‌ను ప్రారంభించారు. ప్రగతి వనంలో సాయంత్రం సింగరేణి వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఉత్తమ అధికారులను, ఉద్యోగులను సన్మానించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు.

టేకులపల్లి, డిసెంబర్ 23: కోయగూడెం ఉపరితల గని(కేవోసీ)లో సింగరేణి డే వేడుకలను ప్రాజెక్ట్ ఆఫీసర్ గోవిందరావు సోమవారం జెండా ఆవిష్కరించి ప్రారంభించారు.

టేకులపల్లి : మాట్లాడుతున్న గోవిందరావు

మణుగూరు టౌన్, డిసెంబర్ 23: సింగరేణి ఆవిర్భావ వేడుకలు మణుగూరు ఏరియా పీవీ కాలనీ భద్రాద్రి స్టేడియంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఇన్‌చార్జి ఏరియా జీఎం వెంకట రామారావు ముందుగా సింగరేణి పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎండీ బలరాం సారథ్యంలో ఎంతగానో పురోభివృద్ధి సాధిస్తున్న మన సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తూ విద్యుత్ ఉత్పాదక రంగంలోనూ సత్తా చాటుతుందని అన్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలి

మాట్లాడుతున్న తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య

బూర్గంపహాడ్, డిసెంబర్ 23: మండల పరిధిలోని ఇరవెండి ఎంపీయూపీఎస్ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని, విద్యార్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని తాళ్లూరి ట్రస్టు చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్య అన్నారు. సోమవారం ఎంపీయూపీఎస్‌లో తాళ్లూరి ట్రస్టు చైర్మన్ అందించిన రూ.5లక్షలు, వాసిరెడ్డి రాజు స్నేహితుల ద్వారా సేకరించిన రూ.2.55 లక్షలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ద్వారా సేకరించిన రూ.2లక్షలు మొత్తం రూ.9.55లక్షలతో పాఠశాలలో కళావేదిక(స్టేజీ), ఆఫీస్‌రూం, స్టాఫ్‌రూమ్, కంప్యూటర్ రూమ్, విద్యుద్ధీకరణ, పెయింటింగ్ తదితర పనులను పూర్తి చేయగా వాటిని తాళ్లూరి ప్రారంభించారు. ఐటీసీ నిర్మించిన హ్యాండ్‌వాష్ స్టేషన్‌ను ఐటీసీ అడ్మిన్ మేనేజర్ చెంగల్‌రావు, ఐటీసీ ఎంఎస్‌కే మేనేజర్ జయప్రకాష్, ఐటీసీ ఎంఎస్‌కే పీవో గీతాంజలి ప్రవల్లిక ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో జమలారెడ్డి, గ్రామపెద్దలు వాసిరెడ్డి రాజా, వల్లూరిపల్లి వంశీకృష్ణ, కర్నాటి రామయ్య, మహంకాళి సత్యం, మాడపాటి రఘు, హెచ్ఎం ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు సుధాకర్, గోపిచంద్, జగన్, తులసీ, రమణకుమారి, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేంద్ర హోంమంత్రి దిష్టిబొమ్మ దహనం

బూర్గంపహాడ్ : దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

జూలూరుపాడు : దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

బూర్గంపహాడ్, డిసెంబర్ 23: మండల కేంద్రమైన బూర్గంపహాడ్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిష్టిబొమ్మను సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరైనవి కావన్నారు. కేంద్ర హోంమంత్రి, ప్రధాని దేశప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. కార్యక్రమంలో పాపినేని సరోజిని, పాండవుల రామనాథం, ఎస్‌కె.అబిదా, బయ్యా రాము, భూపల్లి నర్సింహారావు, పాపారావు, శ్రీను, వెంకయ్య పాల్గొన్నారు.

జూలూరుపాడు, డిసెంబర్ 23: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై పార్లమెంట్ వేదికగా కేంద్ర హోం శాఖామంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేశారని నిరసిస్తూ ఆయన దిష్టిబొమ్మను మండలంలోని గుండెపుడి గ్రామంలో సీపీఎం నాయకులు సోమవారం దహనం చేశారు. బానోత్ మధు, వల్లమల చందర్‌రావు, గడిదేశి కనకరత్నం, ఇల్లంగి సీతారాములు, వల్లమల దానయ్య తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న సీఎండీ

రామవరం, డిసెంబర్ 23: సింగరేణి కొత్తగూడెం ఏరియా రామవరంలో మరమ్మతులు పూర్తయిన కమ్యూనిటీ హాల్‌ను సీఎండీ బలరాం సోమవారం ప్రారంభించారు. డైరెక్టర్లు సత్యనారాయణరావు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సన్మానం

రైతులను సన్మానిస్తున్న కొత్వాల

పాల్వంచ రూరల్, డిసెంబర్ 23: రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని సంగం గ్రామంలో రైతులను సోమవారం డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సన్మానించారు. పాపారావు, వెంకటేశ్వర రెడ్డి, సత్యనారాయణ, రమేష్, సత్యనారాయణరెడ్డి, వెంకన్న, సురేష్, బాలరాజు, మస్తాన్, భగవాన్, మహేష్ పాల్గొన్నారు.

సారపాకలో మరుగుదొడ్లు నిర్మించాలి

బూర్గంపహాడ్, డిసెంబర్ 23: మండలంలోని పారిశ్రామిక వాడగా ఉన్న సారపాకలో మరుగుదొడ్లు, బస్టాండ్ సౌకర్యం కల్పించాలని మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త, అడ్వకేట్ కర్నె రవి సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రజావాణిలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ప్రజలు, భక్తుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని సారపాక జంక్షన్‌లో బస్టాండ్, మరుగుదొడ్లను వెంటనే ఏర్పాటు చేయించాలని కోరారు.

ఆసుపత్రి సమస్యలు పరిష్కరించాలని వినతి

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 23: మండలంలోని కొమరారం పీహెచ్‌సీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వైద్యాధికారి డాక్టర్ లోహితకు పీవోడబ్ల్యూ, పీవైఎల్ నాయకులు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. బుర్రి పద్మ, లక్ష్మక్క, కృష్ణవేణి, సాల్‌కి, విజయ, ధ్వాలి తదితరులు పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు ముత్తంగి అలంకరణ

స్వామివారికి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

భద్రాచలం, డిసెంబర్ 23: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో సోమవారం అంతరాలయంలోని మూలవరులకు హైదరాబాద్‌కు చెందిన భక్తులు రూ.30 లక్షలతో తయారుచేయించి సమర్పించిన ముత్యాలు పొదిగిన ప్రత్యేక గొడుగులను అర్చకులు స్వామివారికి ధరింపచేశారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి బేడా మండపంలో నిత్యకల్యాణాన్ని జరిపారు.

కరెంటు, బోరు మంజూరుకు వినతి

అధికారులతో మాట్లాడుతున్న హరిప్రియానాయక్

టేకులపల్లి, డిసెంబర్ 23: మండలంలోని చంద్రు తండా, తుమ్మలచెలక గ్రామాల్లోని పోడు భూములకు కరెంటు ఇవ్వాలని, బోర్లు వేయాలని కోరుతూ అక్కడి రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సోమవారం ఐటీడీఏ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. బేతంపూడి సొసైటీ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరప్రసాద్ గౌడ్, నాయకులు బొమ్మెర్ల వరప్రసాద్ గౌడ్, మాలోత్ పూల్‌సింగ్, భూక్యా రాజానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

ఐటీడీఏ డీడీకి వినతిపత్రం ఇస్తున్న నర్సారెడ్డి

భద్రాచలం, డిసెంబర్ 23: గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న డైలీవేజ్ కాంట్రాక్టు వర్కర్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ పట్టణ కన్వీనర్ ఎంబి.నర్సారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ డీడీ మణెమ్మను కలిసి వినతిపత్రం అందజేశారు. గడ్డం స్వామి, నాగరాజు, హరిలాల్, మంగమ్మ, ఈశ్వర్, సుబ్బయ్య, సావిత్రి, నాగమణి పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాలను వెలికితీయాలి

భద్రాచలం, డిసెంబర్ 23: విద్యార్థుల్లో దాగి ఉన్న అంతర్గత సామర్థ్యాలను వెలికితీయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఎంఈవో తోటమళ్ల రమ అన్నారు. సోమవారం భద్రాచలంలోని జగదీష్‌కాలనీ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎంఈవో సందర్శించి 1, 2 తరగతి విద్యార్థుల నోట్‌బుక్స్‌ను పరిశీలించారు. 3వ తరగతి గణిత బోధనను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాజా శ్రీనివాస్, మండల స్ట్రాంగ్ టీచర్ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

దమ్మపేట, డిసెంబర్ 23: తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలన్న డిమాండుతో ఈ నెల 27, 28 తేదీల్లో టోకెన్ సమ్మె చేయనున్నట్లు తెలుపుతూ ఎంపీడీవోకు పంచాయతీ కార్మికులు సోమవారం నోటీస్ ఇచ్చారు. ప్రభుత్వం స్పందించకపోతే జనవరి 24 నుంచి నిరవధిక సమ్మెకు దిగుతామని చెప్పారు. పంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు పిట్టల అర్జున్, సుంకుపాకి ధర్మా, మోరంపూడి శ్రీనివాసరావు, బసవయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

ఇల్లెందు రూరల్, డిసెంబర్ 23: పంచాయతీ కార్మికులకు జీవో నంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. నాయకులు గౌని నాగేశ్వరరావు, తొగర సామేలు, కిరణ్, విజయ్, రమేష్ పాల్గొన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా ప్రదర్శన

దమ్మపేట, డిసెంబర్ 23: వ్యవసాయ మిషన్ పాలసీని రద్దు చేయాలన్న డిమాండుతో సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నాయకులు సోమవారం దమ్మపేటలో ప్రదర్శన నిర్వహించారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన వ్యవసాయ, మార్కెట్ విధానం పత్రాలను దమ్మూపేట సెంటర్‌లో దహనం చేశారు. దొడ్డా లక్ష్మీనారాయణ (తెలంగాణ రైతు సంఘం), సుంకుపాక ధర్మా (సీపీఐ), పండూరి వీరబాబు (సీపీఐ-ఎంఎల్ మాస్‌లైన్), మోరంపూడి శ్రీనివాసరావు (సీపీఎం), పిట్టల అర్జున్ (సీఐటీయూ), మోరంపూడి కేశవరావు (రైతు సంఘం) తదితరులు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' నమూనా ఇంటికి భూమి పూజ


భూమి పూజలో ఎమ్మెల్యే జారే

అశ్వారావుపేట టౌన్, డిసెంబర్ 23: ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నమూనా ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సోమవారం భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో మొదటి దఫాగా 3,500 ఇళ్లు మంజూరైనట్లు చెప్పారు. తహసీల్దార్ కృ